శ్రీమత్

అభినవసరస్వతి.

—:(౦):—

[ఇది మాసమునకొకసారి ప్రచురింపఁబడును.]

సంపుటము ౨. | జానపాడు. సాధా॥సం॥ జ్యేష్ఠమాసము. | సంచిక ౬.

బ్రాహ్మణత్వవిచారము.

లోకమున జాతినో క్రియనో గుణమునో సంజ్ఞనో ప్రవృత్తికినిమిత్తముఁజేసుకొని ప్రతిపాద్యప్రతిపాదకతాసంబంధముతో శబ్దము లర్థములందువర్తించునని యున్నది. అర్థము ప్రతిపాద్యము శబ్దము ప్రతిపాదకము. ప్రతిపాద్యతాసంబంధముతో నర్థము శబ్దమందుండుననియుఁ బ్రతిపాదకతాసంబంధముతో శబ్ద మర్థమందుండుననియు శాస్త్రనియమము. గోవనుప్రవృత్తికి గోత్వజాతి నిమిత్తము. పాచకుఁడనుప్రవృత్తికిఁ బచనరూపక్రియ నిమిత్తము. నీలఘటనునుప్రవృత్తికి నీలరూపగుణము నిమిత్తము-రాముఁడు కృష్ణుఁ డనుప్రవృత్తికి రామకృష్ణరూపసంజ్ఞ నిమిత్తము. ఇట్లుండఁగా బ్రాహ్మణశబ్దము జాతివాచియా లేక క్రియావాచియా మరిసంజ్ఞావాచియా గుణవాచియా యనునంశ మిచటవిచార్యము.—

ఐతే బ్రాహ్మణజాతి యిట్టిదని నిరూపించవీలులేనందున బ్రాహ్మణశబ్దము జాతివాచికాదని కొందరందురు. ఎందుచేతవీలులేదన్న నారిట్లుచర్చింతురు.ఎట్లనఁగా. బ్రహ్మముఖమునఁబుట్టినవాఁడుబ్రాహ్మణుఁడా లేక బ్రాహ్మణుఁడువిఖ్యాతముగఁ బెండ్లా

డిన బ్రాహ్మణస్త్రీయందుఁ బుట్టినవాఁడు బ్రాహ్మణుఁడా యొక యజనాదిషట్కర్మములుగలవాఁడు బ్రాహ్మణుడా బ్రహ్మజ్ఞాని బ్రాహ్మణుఁడా. ప్రకృతము బ్రాహ్మణులుగా వ్యవహరింపఁబడెడివారలలో సాక్షాత్తు బ్రహ్మముఖమునుండి పుట్టినవాఁ డొక్కఁడును లేమిని బ్రహ్మముఖమున వొడమినవాఁడు బ్రాహ్మణుఁడనుట యసంగతము. ఇఁక బ్రాహ్మణునకు వివాహితయగు స్వవర్ణస్త్రీయందుఁ గలిగినవాఁడు బ్రాహ్మణుఁడనుటకుఁ బ్రథముని బ్రాహ్మణత్వమును బ్రకృతిని బ్రాహ్మణత్వమును నొక్కటే యగుటచే నాత్మాశ్రయంబనుదోషమాపాదించుచున్నది. ఆత్మాశ్రయమనగా స్వజ్ఞానాధీనజ్ఞాన విషయత్వము. మరి యజనాదిషట్కర్మములుగలవాఁడా బ్రాహ్మణుఁడనియందమా షట్కర్మాచరణాధికారము లేని యనుపనీతుఁడు బ్రాహ్మణుఁగా వ్యవహరింపఁబడక పోవలసివచ్చును. అనుపనీతుఁడు బ్రాహ్మణుఁడుగా వాడఁబడుట లోకానుభవమే కాక " గర్భాష్టమే బ్రాహ్మణముపనయీత ,, ఇత్యాది స్మృతులయందును సుప్రసిద్ధము. ఇదియునుంగాక షట్కర్మాచరణమున బ్రాహ్మణత్వము వచ్చెడిచో షట్కర్మలనాచరించిన శూద్రాదులును బ్రాహ్మణశబ్దవాచ్యులగుదురు. ఇఁక బ్రహ్మజ్ఞాని బ్రాహ్మణుఁడనుటకు బ్రహ్మజ్ఞానులయిన జనకుఁడు మొదలగు క్షత్రియులుగూడ బ్రాహ్మణులే కావలసియుండెనుఁగదా కావున బ్రాహ్మణశబ్దము జాతివాచక మెంతయుంగానేరదు. బ్రాహ్మోజాతావను వ్యాకరణసూత్రమునకు వైయర్థ్యము సంభవించును గావున బ్రహ్మజ్ఞానమును మానసిక క్రియగా నొప్పుకున్నను బ్రాహ్మణశబ్దము బ్రహ్మజ్ఞానరూప క్రియావాచియుం గాజాలదు. జాతివాచకముగానపుడు బ్రాహ్మయని కావలసియుండుఁగాని బ్రాహ్మణుఁడనికా వీలులేదు. అట్లు బ్రహ్మజ్ఞానముగలవాఁడు బ్రాహ్మణుఁడయి బ్రాహ్మణశబ్దము క్రియావాచియైనచో బ్రహ్మజ్ఞానులగు జనకాదిక్షత్రియులయందును బ్రాహ్మణవ్యవహారప్రసంగ ముండనుండెను. ఇఁకనిప్పటినుండి బ్రహ్మజ్ఞానులను బ్రాహ్మణులుగా వ్యవహరింతమనుట కనాదివ్యవహారమునే గ్రహించవలెను గాని యన్యము కాదు. మరియు బ్రాహ్మణత్వము శుక్లాదిగుణములనంతర్భూతమయినది కాతునికిని గుణవాచికూడఁ గాదు. ఎవ్వరికిని బ్రాహ్మణుఁడని పేరుండనందున బ్రాహ్మణశబ్దము సంజ్ఞావాచియుం గాదనీ పెక్కండ్రు బుద్ధిమంతులు జేసెడి పూర్వపక్షములపయి బ్రాహ్మణశబ్దము జాతివాచియే కాని వేరు కాదని నొక్కి వక్కాణించుచున్నవారము. బ్రాహ్మోజాతావను పాణినీయన్యాయమును బ్రాహ్మణోస్యముఖమాసీతను శ్రుతియును నిందుకుఁ బ్రబలనిదానములు. ఈ బ్రాహ్మణోస్యముఖమాసీతను శ్రుతియందును బ్రాహ్మణశబ్దము జాతివాచి కాదని చెప్పఁగూడదు. అట్లు జాతివాచి కానిచో వెంటనే బాహూరాజన్యఃకృతః ఊరూతదస్యయద్వైశ్యః అనిశ్రు

క్షత్రియవైశ్యజాతుల యుత్పత్తి చెప్పఁబడదు. ఐతే బ్రాహ్మణజాతియే దియనిన బ్రాహ్మణునకు వివాహితయగు సవర్ణస్త్రీకిఁ గలిగిన కుమారునిదే కాని యితరము కాదు. మొదటి బ్రాహ్మణుఁడును నీలాటివాఁడేయై ప్రవాహరూపముచే ననాదిసిద్ధముగ నతిక్షిప్తమున్నందున నాత్మాశ్రయరూపదోషముగూడ నాపాదించదు. ఇందుమీద నే కొంద రవివేకిశిఖామణులు వ్యాసశుకశౌనకఋశ్యశృంగాదిమహామును లబ్రాహ్మణులని వాపోవుచున్నారు. లోకాతిగప్రాభవులయి సర్వస్వాతంత్ర్యము వహించి యేదియో యొకనిమిత్తమున శరీరపరిగ్రహాదికం బొనరించిన దేహాద్యాత్రవిదులగు వ్యాసాదుల యుగాంతరీయ చరిత్రమును మన ముదాహరణముఁ దెచ్చుకొనుట కంటె వేరొండు మూర్ఖత్వ ముండఁబోదు. అట్టికులమునకు వారెంబోల్చుకొనిన నన్నిటికిని బోల్చుకొనవలసియుండును. సద్యోగర్భమునఁ దపస్సిద్ధులైకాని మృగాదిమనుష్యేతరయోనులయందుఁ గాని యయోనులయి గాని జనించినవార లీకొత్తబ్రాహ్మణ్యము సంపాదింపఁజూచువారలయ్యుండుకేని నా వ్యాసాదులతో సరిపోల్చుకొనవచ్చును. వ్యాసులు క్షత్రియుఁడగు నుపరిచరవసుమహారాజు వీర్యముచే మత్స్యగర్భమున జనియించి యోజనగంధి నాఁబడి దాశరాజుచేఁ బెంపఁబడుచు నావ గడపెడి సత్యవతి సద్యోగర్భమున వేదవిభాగపురస్సరంబుగ జగదుద్ధారంబొనరించ నవతరించిన శ్రీమహావిష్ణువు కాని వేరు కాదు. ఒకువంక లెన్నియైనది తెలియని తిట్టమూర్తులందరును వ్యాసుల యుత్పత్తి హేయమన్నట్లు ప్రలపించుచుందురు. ఎన్ని సంవత్సరములో మైథునము జేయఁజేయ యోనినఁబడి నవమాసములపర్యంతము గర్భనరకమనుభవించి భూమికి వచ్చిన బహువత్సరములకు రెండుమూడుతోరి మొరికూతలు నేర్చుకొనిన వైథవేయులు గ్రుడ్డువచ్చి పిల్లను వెక్కిరించిన రీతి వ్యాసులపైనాడిపోసుకొనిన నామహానుభావుని యనూనప్రభావమున కేమిలోటు గలుగును. స్నానసమయమునఁ గలిగిన యకస్మాన్మోహమున స్ఖలితమై సరఃపతితమగు విభాండకముని వీర్యముం బానముసేసిన లేడికి లేడిపిల్లయే పుట్టక ఋశ్యశృంగుఁడేల పుట్టవలె. మిత్రావరుణులు గంధర్వమిథునదర్శనముచే స్ఖలితమైన స్వవీర్యమును గలశమున నుంచిన మాత్రమున నందు మహాతపశ్శాలులగు వసిష్ఠాగస్త్యులు జనించవలెనా. స్వతంత్రులు గానిచో వీరియుత్పత్తులీరీతి విచిత్రకరములై యుండవు. ఏవిషయమునఁ గూడ వీరిందుల దూగన్సి సామాన్యులు వీరి జన్మలిట్టివగుట సంకరులనియుఁ బ్రకృతము గౌరవభాజనులగు బ్రాహ్మణులేతద్గోత్రజులగుట వారుగూడ నట్టిరులేయనియు వాపోయిన బోవనిండు వీరి జననాదులిట్టియాశ్చ

ర్యకరములైనవియగుటచే వీరు మహాత్ములైతే నగుదురుగాక బ్రాహ్మణులుమాత్రము
కా నేరరని కొందరభిప్రాయపడుదురే. మఱి బ్రహ్మబీజసంభూతులును బ్రాహ్మణునిచే విధి
వత్తుగానుపనయనాదివిధులచేసంస్కరింపఁబడినవారలునునీశ్వరానుగ్రహము సంప్రా
ప్తముగాఁబడసినవారలునునగుటవలనవారు బ్రాహ్మణులగుటకించుకంతయు సంశయముం
డదు. ప్రకృతము బ్రాహ్మణత్వమునకాసించెడి బ్రాహ్మణేతరులొకవేళ మేమును బ్రాహ్మణ
బీజప్రభవులమేయనియనుకున్నను జౌర్యమున నుదయించియుందురుగాని ప్రత్యక్షము
గా నుదయించుటకు నన్యవర్ణస్త్రీవివాహములేని యీకలికాలమున సంభవించదు అట్టి
కులటాపుత్రులకు బ్రాహ్మణులు బహిరంగముగా నుపనయనాదిసంస్కారములుజేయ
జాలరనుటకు నిస్సంశయము. ఇట్టి బ్రాహ్మణేతరులకు వేదములయందుఁజెప్పఁబడియు
న్నదని యజనాదికర్మలఁజేయించఁజూచుట యయ్యవారినిజేయఁబోయినఁ గోతియైన
చందముకాని వేరుకాదు. వర్ణచతుష్టయమునకుఁగూడ యజనాధికారమున్నదని వే
దములే చెప్పినచోఁ దద్విధజనకర్తయగు వ్యాసులతండ్రి పరాశరుఁడు శ్లో॥ కపిలాక్షీర
పానేన బ్రాహ్మణీసంగమేనచ వేదాక్షరవిచారేణ శూద్రశ్చండాలతాంవ్రజేతని యేల
చెప్పియుండును. శ్లో॥ కృతేతుమానవాధర్మా స్త్రేతాయాంగౌతమాస్మృతాః। ద్వా
పరే శంఖలిఖితాః కలౌ పారాశరాస్మృతాః అనియున్నందునఁగలియుగంబునకుఁ బరా
శరస్మృతి ముఖ్యప్రమాణమైయున్నది. శ్లో॥ ధర్మంజిజ్ఞాసమానానాంప్రమాణం ప్రథ
మం శ్రుతిః। ద్వితీయంధర్మశాస్త్రంచ తృతీయంలోకసంగ్రహః॥ అనుభారతవచనాను
సరణిని ధర్మశాస్త్రములు ద్వితీయప్రమాణములైయున్నవి. ఈభారతాదులలోఁ
దమకనుకూలములగుస్థలములు ప్రమాణములుగాగ్రహించినపుడు సర్వముం గ్రహించవ
లసియేయుండునుగావున నందును బద్ధులైయేయుండవలయునుగదా. యుగాంతరీయపు
రుషనిష్ఠమగు బ్రాహ్మణత్వమే కలియుగమందుఁగూడ నాశ్రయించఁదగుననుటయు నప్పటి
ధర్మములకునునిప్పటిధర్మములకునుజాలభేదముగనుపట్టెడు. పూర్వయుగముల గురుదారగ
మనగోవధవిధవోద్వాహాదులుధర్మములైయున్నవికలియుగమందవిసుతరామధర్మములు
ప్రస్తుతము బ్రాహ్మణబీజముచేశూద్రాదియోనులయందుఁ బుట్టినవాఁడెవఁడును బ్రాహ్మ
ణుఁడుగా వ్యవహరింపఁబడుటలేదు. బ్రాహ్మణక్షత్రియాదిజాతులు వ్యవహారాశ్రయ
ములుగదా. పరమార్థముతోఁజూచిన ద్వైతమే యవసరములేక యిప్పటిమనయార్య
మతస్థులయభిప్రాయముచొప్పున నగ్రజులు నంత్యజులు నేకమైయే యుండనగునుగా
వునఁ గలియుగమున బ్రాహ్మణునకు వివాహితస్త్రీయందుఁగలిగినవాఁడే బ్రాహ్మణుఁ
డు. వాఁడే షట్కర్మాచరణయోగ్యుఁడనుట సిద్ధము. శ్లో॥ జన్మనాజాయతేశూద్రః

కర్మణాజాయతేద్విజః । వేదపాఠేనవిప్రస్స్యాద్బ్రహ్మజ్ఞానేనబ్రాహ్మణః॥ అనుస్మరణమున బ్రాహ్మణునకువివాహితయగు బ్రాహ్మణియం దుదయించినవాఁడు శూద్రుఁడు కాని బ్రాహ్మణుఁడుకాఁడని కొందరుబుద్ధిమంతులుచ్చరింతురు. ఐతే వారివాదము సమస్తమనుజులును జన్మచేశూద్రులనియో లేకకొందరనియో. సమస్తమనుజులును జన్మచేశూద్రులనినఁ జండాలులుగూడ శూద్రులు కావలసివచ్చును లేక కొందరే శూద్రులనియనినచో వారిలో శూద్రస్త్రీకిజన్మించినవారే శూద్రులా లేకక్షత్రియాదిస్త్రీలయందుఁగలిగినవారుకూడనా శూద్రస్త్రీకిజన్మించినవారుమట్టుకేశూద్రులైన బ్రాహ్మణస్త్రీకిజన్మించినవారుకానేకారు లేక క్షత్రియాదిస్త్రీలకుఁగలిగినవారుశూద్రులన్నఁ బ్రకృతవ్యవహారమునకు విరోధమువాటిల్లును. శూద్రాపుత్రుఁడు ప్రథమముశూద్రుఁడేయై బ్రహ్మజ్ఞానసంపాదనానంతరము బ్రాహ్మణుఁడగునని యనఁజెల్లదు. శూద్రాపుత్రుఁడు కర్మచేద్విజుఁడై వేదపాఠముచేవిప్రుఁడయ్యెడిచో బ్రహ్మజ్ఞానముచేబ్రాహ్మణుఁడుగూడ నగునుగాని యట్లెక్కడను గనుపడుటలేదు. ఇఁక బ్రాహ్మణస్త్రీకుదయించినవాఁడే కర్మశూన్యుఁడగుటవలన జన్మచేశూద్రుఁడు. అనఁగా శూద్రసముండును నాశూద్రసముఁడే కర్మాధికారముగలిగినపుడుద్విజుండును నట్టిద్విజుఁడే వేదపాఠానంతరము విప్రుండును నావిప్రుఁడే జ్ఞానానంతరముబ్రాహ్మణుండును నని బ్రహ్మజ్ఞానప్రయుక్తమగుబ్రాహ్మణత్వముగూడ ద్విజత్వవిప్రత్వములవలె బ్రాహ్మణికిజనించిన బ్రాహ్మణునకేకాని యన్యునకుఁగాదని యెఱుఁగునది. బ్రాహ్మణస్త్రీకి బ్రాహ్మణునివలనఁగలిగినవాఁడే బ్రాహ్మణుఁడగుచుండఁగా మరలనతనికి బ్రహ్మజ్ఞానముచేబ్రాహ్మణత్వము పిష్టపేషణమువలె విరుద్ధమైయున్నదనికూడ నాక్షేపించవలసినయంశమే. అందుకు బ్రహ్మశబ్దము పుంలింగమనియు నపుంసకలింగమనియు ద్వివిధమైయున్నయది. అందొక బ్రాహ్మణశబ్దము జాతివివక్షకై చతుర్ముఖవాచకమగుపుంలింగబ్రహ్మశబ్దమువలన నిష్పన్నమైనది. రెండవ జ్ఞానవివక్షకై పరబ్రహ్మవాచకమగునపుంసకలింగబ్రహ్మశబ్దమువలననిష్పన్నమైనది. బ్రాహ్మోజాతావనుసూత్రముయొక్క ప్రవృత్తిపుంలింగబ్రహ్మశబ్దమునకేగ్రహించినందున నీనపుంసకలింగబ్రహ్మశబ్దమునం దనవసరము. అదియును శ్లో॥ తావాన్ వేదేషుసర్వేషుబ్రాహ్మణస్యవిజానతః అని గీతాభాష్యమున శ్రీశంకరాచార్యులు బ్రాహ్మణుఁడనఁగా సన్న్యాసియనిప్రదర్శించిరి. విద్వాంసునకే సన్న్యాసాధికారమున్నందునను సన్న్యసించినవాఁడే బ్రహ్మజ్ఞానియగుటవలనను బ్రాహ్మణుఁడనఁగా బ్రహ్మజ్ఞానియనియు బ్రహ్మజ్ఞానియనఁగా సన్న్యాసియనియు నర్థముంజెప్పనగు

బ్రాహ్మణోనిర్వేదమాయాతను శ్రుతియందు బ్రాహ్మణునకే సన్న్యాసాధికారమున్నం దున క్షత్రియాదులు సన్యసించి బ్రహ్మజ్ఞానులై బ్రాహ్మణత్వముం బడయవీలులేదు కావున జాతిచేనెవఁడు బ్రాహ్మణుఁడో వాఁడే కర్మాచరణాదికముచే ద్విజత్వాదికముఁ సంపాదించి జ్ఞానముచేఁగూడ బ్రాహ్మణుఁడగుచున్నాడు కాని యన్యుఁడు కాడని పిష్టపేషణవిరోధము పరిహరణీయము. శూద్రాదులకుఁగూడ జ్ఞానముచే బ్రాహ్మణత్వలాభముకానేరదు. వజ్రసూచ్యుపనిషత్తు క్రియావాచియగు బ్రాహ్మణశబ్దముం గ్రహించి బ్రాహ్మణత్వము జాతికాదని చెప్పినదికాని జాతివాచకమగు బ్రాహ్మణశబ్దముంగ్రహించి కాదుఅట్లయినచో శ్రుతిస్మృత్యాదిబహువిరోధముచే వజ్రసూచ్యుపనిషత్తు కప్రామాణ్యప్రసంగమువచ్చును. వేదవిదిబ్రాహ్మణేవసంతి బ్రాహ్మణోస్యముఖమాసీత్. బ్రాహ్మణో నిర్వేదమాయాత్. ఇత్యాదిశ్రుతులును గర్భాష్టమే బ్రాహ్మణముపనయీత-బ్రాహ్మణస్యధనం క్షేత్రం బ్రాహ్మణక్షత్రియ విశాం స్వభావప్రభవైర్గుణైః-ఇత్యాది స్మృతులును బురాణములును నిక్కడ ననుసంధేయములు బ్రాహ్మణుఁడనియు క్షత్రియుఁడనియు వైశ్యుఁడనియు శూద్రుఁడనియు నిత్యాదిసర్వజనవ్యవహారము ప్రత్యక్షమే-క్షత్రియాదిశబ్దములవలె జాతివాచియగు బ్రాహ్మణశబ్దము సర్వలోకవిదితము జ్ఞానవాచియగు బ్రాహ్మణశబ్దము విద్వద్వ్యవహారమాత్రగోచరము గాని సార్వజననము కాదని సర్వముఁ సమంజసము.

ఈ బ్రాహ్మణత్వవిషయమైయె భారతీయమగు గాథయొక్క టిక్కడ వక్కాణింతుము.

భారతము-అనుశాసనికపర్వము

ప్రథమాశ్వాసము

——:0:——

క॥ అనినఁ బితామహుతోన । జ్జనపతి బ్రాహ్మణ్య మవులజాతులమూటన్
జనియించినవానికిదొరఁ । కొనునొకో యతివిమలకర్మగుణయోగములన్ 1

వ॥ అనియడిగిన నతం డతనికిట్లనియె 2

తే॥ బ్రాహ్మణత్వంబు కడుదుర్లభం బనేక । జన్మములఁ బొంది తిరుగంగ సంభవించు
నపుడు గనునది యున్నతమైనయప్ప । దంబు విను మెఱుఁగించెద దాని తెఱఁగు 3

—ఇంద్రమతంగసంవాదంబను నీతిహాసప్రకారము—

వ॥ అది ఇంద్రమతంగసంవాదంబను నితిహాసంబాకర్ణించిన నెఱుంగనగుంగావున నక్కథయుపన్యసించెద నొక్కవిప్రునికొడుకు మతంగుండనువాఁడు యజ్ఞార్థంబైన పనికిఁ దండ్రిపనుపునం బోయిపోయి 4

కం॥ మదమున పెలుచనయొకగా । డిదకొదమం గోలగొనియడిచె నడిచిన న
వ్వాపవి తనతల్లిఁజేరఁగ । నదిచని నన్నీతఁడడిచెనని చెప్పటయున్ 5

ఆగార్దభి తనకొదమతో వీఁడుచండాలుండు ప్రచండస్వభావుండుగాకుండునే యనినఁ బూర్వజన్మకర్మవిశేషంబునఁ దిర్యగ్జాతిభాషావిదుండగుట నవ్విప్రపుత్రుం డప్పలుకులువిని యిది దూషణంబుగాదు నిరూపణాలాపంబైయున్నదియటుగావున మాలతనంబుగలుగ నేర్చునని నిశ్చయించి యగ్గాడిదకడకుంబోయి 6

కం॥ తనకుం జండాలతవ । చ్చినకారణమడిగి దానిచేతం గంద
ర్పునిచెల్లి మంగలికి నిజ । జననికిఁ బొందగుటవిని విషాదముతోడన్ 7

వ॥ తనపోయెడుపనికిఁబోకమరలి సదనంబునకుంజని జనకునికత్తెఱంగెల్ల నెఱింగించి యతనితో శూద్రబీజంబున బ్రాహ్మణియందుజన్మించినవాఁడుచండాలుండగుటకుసందియంబేమి గార్ధభి శాపజాతగానోపు నది యున్నరూపపలికె బ్రాహ్మణ్యంబు తపంబునసంపాదించెదంగాకయని పల్కి వీడ్కొని వనంబునకుంబోయి 8

కం॥ పరమతపమాచరింపఁగ । సురపతి వొడచూపి యడుగు సువ్రత నీకున్
వరమిచ్చెదననిన ధరా । మరత్వమిమ్మనియెనతఁడు మదిముదమొదవన్ 9

చ॥ అనవుడు బ్రాహ్మణత్వముమహత్వమెఱుంగవ యన్యజాతికం
దు నెయదియొండువేఁడు మదిఁదోఁచినమేలనియెన్ బలారి వాఁ
డనితరసాధ్యమైనతపమస్ఖలితంబుగఁజేయుచుండెదన్
జనుముమహాత్మనీవనిన సస్మితుఁడై యతఁడేగె నేగినన్ 10

వ॥ మతంగుండేకపాదంబుననూరేండ్లుతపంబుచేసిన నింద్రుండుక్రమ్మరవచ్చి 11

తే॥ ఏనువలదనిచెప్పినమాన వెట్టు । పరమదుర్లభపదమానపడోకరంబు

మేలితపమాచరించితే చండాలుఁడిట్టి । దానన సయించు నిదినీకుఁదగదువిభుఁడు 12

వ॥ వినుమిత్తెరంగు తపంబునకుఁ బదిమడుంగులుచేసి చండాలుండుశూద్రుండ
గు నూరుమడుంగులుచేసి శూద్రుండు వైశ్యుఁడగు వేయిమడుంగులాచరించి వైశ్యుం
డు క్షత్రియుండగు నప్పుణ్యాచరణంబునకుఁబదివేలుమడుంగులునిర్వర్తించి క్షత్రియుం
డుదుర్బ్రాహ్మణుండగు నానియమంబునకులక్షమడుంగులుసల్పి శమదమసత్యాహింస
ల నమాత్సర్యంబున నార్యబ్రాహ్మణహృదయంబులు పదయంబులుగావించి దుర్బ్రాహ్మ
ణుండుసద్బ్రాహ్మణుండగు నిట్లుబ్రాహ్మణ్యం బలఁతులంబడయనచ్చునే పడసియు న
దిచెడకుండ నడుపశక్యంబగునే యనేకజన్మంబుల నొకప్పుడుబ్రాహ్మణజన్మంబునొంది
యుఁ గొందరుధనవాంఛావిషయలౌల్యాదులం దదాచారంబుదిగ విడిచిచెడుదు రట్టి
మహాపదంబుగోరి నిన్నునీవయేలవినాశంబునొందించుకొనియెద వీతపోనిష్ఠచాలించి త
గునదియొక్కవరంబువేడుమనియె ననినవాడూరకున్న నాఖండలుండరిగె వెండియు

కం॥ అంగుష్ఠమొకటిమోపి మ । తంగుఁడునూరేండ్లుచేసెఁదపము నియతిమై
నంగములో నస్థులతో । సంగతముగఁదోఁప వెక్కసముగానరముల్ 14

ఆ॥ ఇట్లుచేసె శక్తియెల్లనుగడచన్న । నతఁడు నేలవ్రాలె నతిరయమున
వచ్చియమరఁబట్టివాసవుఁడక్కట । నీకుఁజెప్పనయ్య నెమ్మినేను 15

వ॥ క్షత్రియాదులచేతం బట్టుపడనిబ్రాహ్మణ్యంబసాధ్యంబు బ్రాహ్మణ్యంబను
శార్దూలంబుతోడిమేలంబుదక్కుము నీకునొక్కవరంబిచ్చెదఁ గైకొనుమనిపల్కుటయు
నతం డొడఁబడినఁ బరమానందంబున 16

ఆ॥ చండదేవుఁడనఁబ్రశస్తినహించి సు । స్త్రీలుపూజనంబుసేయఁ గామ
రూపధారియై నిరూపింపవిహగభా । వంబుగల్గి ప్రమపవర్తివగుము 17

కం॥ అనివరమిచ్చిమహేంద్రుఁడు । చనియెనని నవిని యజాతశత్రుఁడుగాంగే
యునితో బ్రాహ్మణ్యముపెర । జనములకుంబొందఁగా నశక్యంబేని౯ 18

వ॥ విశ్వామిత్రుం డెట్లుపొందె నత్తెరంగెరింగింపవేయనియడిగిన యన్నరదేవున
కు దేవవ్రతుండిట్లనియె.

—విశ్వామిత్రునకు బ్రాహ్మణ్యంబుగలిగినతెరంగు—

సీ॥ జాహ్నవీదేవికిజనకుఁడై వెలసిన జహ్నునికులమునసంభవించె
గాధినాఁ బ్రకటభూకాంతుఁ డాతనిపుత్రియగుసత్యవతి దన కాలిగాఁగ
నిమ్మనియర్థించె నమ్మహీశ్వరు రుచికుండనుముని భృగుకులవరేణ్యుఁ
డతనికీనొల్ల కప్పతి దనకూతుఁన కుంకువగాఁజెప్ప నొక్కకర్ణ
మసితమై తెలుపారెడుహరులువేయి । మానియైభార్గవుండు దేరబూని వరుణుం
గానఁజని యవ్విధముఘోటకములవేఁడె నాతఁడిచ్చుటతోడఁబడియతనితోడ 20

చమత్కారమంజరి.

——:(o):——

ద్వితీయాశ్వాసము.

కం॥ శ్రీమత్ప్రాంగణపరిసర । స్తోమసముత్కీర్త్యమాన దుర్ధర్ష భవో
ద్దామాఘౌఘతలవిమర్దక । శ్రీమూలకరత్రిదండ లక్ష్మణయోగీ. 1

వ॥ అవధరింపుము 2

మ॥ అపుడా ముత్తైపుపాచికల్ విడచి తానాడంగ నందొక్కసా
రెపయింగేలటుసాచి భీష్మకధరిత్రీజానిగారంపుపు
త్రి పరాకయ్యె విలోచనాస్యములనుద్వృత్తాద్భుతావేశచి
హ్నపటూద్భాసివికాసహాసరుచులందంబొప్ప సంధిల్లఁగాన్ 3

సీ॥ కమనీయచలవాతకంబళాందోళితకుండలంబులు దిద్దుకొంటమాని
ధళధళాయితస్ఫాలఫలకనిర్మలఘర్మశీకరంబుల గోటఁ జిమ్మమాని
శ్రుతిపుటీఘటితమంజులమంజరీభ్రమద్భృంగీగణములఁ దోలంగమాని
తనులతాచ్ఛాదకాదభ్రసితాభ్ర రంభాపరాగం బెడబాపమాని
చటులతరయోషిద్వ్యపదుచ్చైర్నిబద్ధ । బహుళకింకింక్రియోత్తరభంగిమాని
చేష్టలెల్లనుదక్కియచ్చెలివహించె । ఘనతరంబైన పాంచాలికాక్రమంబు 4

ఉ॥ కొండొకసేపిటు ల్కుటిలకుంతలి గాఢపరాకవస్థచే
నుండి ప్రబుద్ధయై తలయటూచి యొకించుకనవ్వి శార్ఙ్గకో
దండునితోడఁ జెల్వాలనుదారతఁ గన్గొనుచున్ విలాసితా
ఖండతఁ బందెమేరిదనఁ గంజదళాక్షుఁడు వల్కె నెమ్మిలోన్ 5

కం॥ ఏలపరాకైతివినీ । వాలాగునమాతృసోదరాదులునీకి
వ్వేళఁదలంపునవచ్చిరొ । బాలా నాయాననీకుఁ బన్నడఁ జెపుమా 6

చ॥ అనఘుఁడు రుక్మిణీపతియు నన్యవధూప్రకరామణీయకా
భినయకళల్ జయింపఁగను బెద్దయొనర్చియు నంతనాత్మభా
వనిహితవిస్మయప్రసృతవిస్ఫురభరంబయి తోఁచి శౌరితో
ననియె ముదాగతాఘనగసాయనమాధురిసానురీతులన్ 7

మ॥ ఇల లేఁబోన్నకుఁ జేరి ప్రాలి యవితా మెచ్చోటివో యింతరా
చిలుకల్ పల్కఁగ నాలకింపుము పరాక్షిప్తంబుతో నుంటి న
న్నెలుఁగింపం జెప్పుమటంటివేని మనలన్ బారంగ నీక్షించి య
చ్చెలితో నొక్కశుకంబు మంజులవచశ్శ్రీఁ బల్కె నిబ్భంగులన్ 8

మ॥ తెలియం జూచితి మెంతయున్ నిఖిలదిగ్దేశంబు లాడాడకున్
గల పేరెన్నికఁ గన్నకన్నెలఁ గనున్ గన్గొంటి మొందైనను
గలరే యిట్టి విచిత్రపాత్ర శుభదాకారాఢ్య లెంతేని ని
న్నెలుతెల్లన్ మనలక్షణాసతికిలో జ్జైనుమ్ము రమ్యాకృతిన్ 9

క॥ అరయఁగ నగోచరములై పురుషమృగాంగాంగ నేత్రపుటయుగములకున్
హరహర మురహర పురహర నరసఖనందనుల రూప వైశద్యంబుల్ 10

చ॥ అల మనలక్షణాసతికి నర్హుఁడితండు వరుండు గాఁగ నే
వల హితబుద్ధిఁ జూడ బహువల్లభుఁడన్నది యొండె కాని యం
చలశుకభర్త పల్కె నన నాహరి యేగతిఁ బక్షిభాషణం
బులు దెలియంగ నేర్చె తదిపొందుగ నా కెఱిఁగింపు మెంతయున్ 11

సీ॥ నావిని భీష్మకనందన పల్కె మా వారి వీటను బహిర్వనములోనఁ
గంకాళకటకనాఁ గలదొక్క శక్తి నే నా దేవి దర్శింప ననుఁ గుజాల
నొడఁ గూడి కన్నియ ఘనచతుష్టయ యొక నాఁడు నీరాడి కడుశుద్ధచీరఁ గట్టి
కుడుమకమును యగ్గుడి కేగి బంగారుపూవుల నా యమ్మఁ బూజ జేసి
యలికఫలకస్థలమున నంజలి ఘటించి చక్కదనమును నాయువు సంపదయును
నతులకీర్తియు ధర్మసత్వ్తయుఁ గలుగు । మగఁడు గావలయు నటంచు మదినిఁ గోరి॥12

క॥ దుర్గే లీలాలోలిత । భర్గే కరుణాకటాక్షపాలిత తనుభ
ద్వర్గే రామాస్మరణాని । సర్గే మాంపాహి యనుచు సాగిలి మ్రొక్కన్ 13

క॥ కలకలముఁ జేసెనవ్వా కలఁ గలవిహగంబు లొక్కగమిమ్మై మిగులం
గలగళతనప్పుడుండితి గలకలతో నేమి దేమి కారణమనుచున్ 14

ఉ॥ అప్పుడు పాంథవేషమున నచ్చట నొంకొకవృద్ధసిద్ధుఁ డీ
విప్పలు కట్టిదో యనుచు నెంతయుఁ జింతిల నేల యవ్వ మేల్
జెప్పుట కాని యొండుమరి లేదని యూరడిలంగఁ బల్కి నా
కప్పరుషాధ్యుఁ డిచ్చె వర మండజవాగవబోధసిద్ధి గాన్ 15

ఆ॥ నాటనుండి నాకు నానావిహంగమ । భాష లెల్లఁ దెలియఁబడుచునుండు
ననుచుఁ జెప్పఁ గృష్ణుం డంగుళి న్నాసాపు । టీతటమున సంఘటించి యపుడు 16

కం॥ మిగుల గనక్కజమనుచును । దెగువం జాలించి కేళి దిగ్గనఁ జనియెన్
మృగనయనయొార్తు గిల్కల । పగడపుపావలు నిజాగ్రభాగమున నిడన్ 17

వ॥ అప్పుడు నానాప్రసూననికాయకాయమాన స్తంభీకృతరంభాకాండంబుపై
నొక్కింత యొరగి కొన్నినలఁ జెన్నగుపాన్నల క్కై మొగమెత్తి 18

తే॥ చాలలోలేక్షణుండై విశాలశాలి । సాలబాలప్రవాళప్రవాళపంజ
రాంతరనితాంతవిశ్రాంతకాంతరాజ । శుకయుగముఁ గాంచెఁ గాంచనాంశుకధరుండు

కం॥ ఈగతిఁ గన్గొని యత్యను । రాగముతో నంతఁ జిల్కరాల్చిన యొకపు
న్నాగప్రసవముఁ గని యది । వేగమె కెంగేలఁ దాల్చి వెలదులతోడన్ 20

మ॥ అమరంగాఁ దమలక్షణాఖ్యకమలాస్యాలోకచూడావతం
సమునాభీపుట మిట్లిసంగునని యిచ్చన్ నా కెరుంగించుచం
దమునన్ రాజశుకాఢ్య మీవికచపున్నాగప్రసూనంబుఁ దా
ల్చె మదగ్రంబున లేమలార మిగులం జిత్రంబుగన్గొంటిరే 21

వ॥ అని వెండియుఁ దదాకారశోభావైలక్షణ్యంబు గాంచి మనుష్యవాగవబోధ
సామర్థ్యంబు వీటికి సంభవించ నేర్చునని తలంచి

సీ॥ ఓరాజకీరంబులార లక్షణయనుకోమలి యేరాజుకూతురొకో
యప్పుణ్యాసంశీలుఁడైన విశ్వంభరాధీశుఁ డేలెడిది యేదేశమొకో

యట్టిదేశంబున నశ్రాంత మమ్మహీధవుఁడున్న దేరాజధానియొకో
పరిశుద్ధ తత్ప్రభావస్వభావంబు లేపగిది మీ కెఱుఁగఁగబడియెనొకో
యీయశోకిశోభ మీ కెచటిదొకో యిచటికేతేర మీతలం పెద్దియొకో
యిన్నివృత్తాంతములును మాకేర్పడంగ వరుసనెఱిఁగింపుఁడని యదూర్వహుండు వేఁడ

వ॥ ఇట్లు వేఁడినయతనియాత్మభాషావబోధకౌశలంబునకు నక్కజంబంది యతని పున్నాగప్రసవశ్లక్ష్ణ్యంబునకు మిగులం దలయూఁచి యతనిపృచ్ఛావైఖరీ వైశద్యంబునకు మెచ్చి తత్సహసంభాషణాపేక్షులై నికటసముల్లసత్పల్లవకుళమంజరీపంజరంబున నధివసించి యొక్కకీరసార్వభౌమంబు మనుష్యభాషణంబుల నిట్లనియె.

కం॥ జోహా గోపురుషోత్తమ । యోహో నీసేయుప్రశ్నమొనరె సురాహో
రాహంక్రియాపహారి । వ్యాహారాహీన విహితవైఖరితోడన్ 25

వ॥ అనిమఱియును 26

ఉ॥ తానొనరించు దేశములఁ దద్దయు నంచితసంచితాసహ
శ్రీనిరపాయతం దనువశీకృతుఁ జేసిన మెచ్చి భారతీ
జాని యొసంగ మద్రమనుసంజ్ఞ నెసంగెడు నొక్కదేశ మో
మానవతీమనోజ మహిమండలిలోఁగల దందునారయన్ 27

మ॥ మతి నెన్నందగి యానువత్సరికహేమంతార్ధ బాలామనః
కృతబాలాతపసేవనోద్యమ నిరర్థీకారదక్షధ్వజా
యుతవిభ్రాజితధర్మహర్మ్యములతో నుర్వీజనస్తుత్యసం
స్థితిఁ బ్రోలొక్కటి రత్నగోపురమునాఁ జెన్నొందునశ్రాంతమున్ ॥ 28

తే॥ అదియు నిజరాజధానిగా నధివసించి । చెలఁగు నద్దేశపతి బృహత్సేనుఁడనఁగ
నతనికీర్తిప్రతాపంబు లరసి యెన్నఁ । దరమె చిత్రశిఖండినందనులకైన॥ 29

కం॥ కోదండచండనిజభుజ । కోదండము దండమేలకో మాకరిరా
డ్వేదండసింహ యిఁక నీ । వేదండనికొలుచు శత్రువిసరములతనిన్ ॥ 30

సీ॥ తనకు నుద్ధతమధుధ్వంసిజాగ్రత్కరాగ్రస్థచక్రంబు కంకణము గాఁగ
దనకు జలంధరాంధకహారిబాహురింఖత్త్రిశూలంబు చిక్కంబు గాఁగ
దనకు ధరాంధరాంతకభుజాభిదురాసితల్లజంబది రచ్చబల్ల గాఁగ
దన కంబుధీశహస్తప్రశస్తోగ్రపాశంబు సందిటిదోరకంబు గాఁగ

గని వారిదృఢప్రయత్నముఁ । గనివారకమరియునని యోఁ గౌతుకమొసంగన్ ౫౯

సీ॥ తర్కింప నొకశక్తిధరుని చే దళితగర్భంబగు క్రౌంచపర్వతము గాదు
గనుఁగొన నొకతపోధనుని చే నౌన్నత్యమడుగంటఁబడిన వింధ్యాద్రి గాదు
పరికింప నొకమహాబలుని చేమహిమఁగోల్పడినట్టి మేరుశైలంబు గాదు
వివరింప నొకదైత్యవీరు చేతను బెల్లగిలినట్టి రాజతాచలము గాదు
వేయిశక్తిధరుల్ పదివేలతపోధ । నులును గోటిమహాబలుల్ నూరుకోట్ల
దైత్యవీరులుగూడిన దాకితరల । నట్టిధృతిశాలి మందరాహార్యవాలి ౬౦

వ॥ కావున ౬౧

కం॥ పౌరంజనపురవాసులు । మీరందరుఁగూడిచనుడు మేకొన్న నృతిన్
దేరంపగమగునగ్గిరిఁ । జేరం దరశత్వముడిగి చెలగుచునని నన్ ౬౨

ఉ॥ అర్థిననుగ్రహించి యమృతాశన్బులు కెల్ల నేటితో
సార్థముసేయఁబూనితి దయాపరమూర్తివి వాసుదేవ యీ
యర్థముమీకటాక్షముననయ్యెడిమాకని యుక్తిదేవతా
ప్రార్థనఁజేసి యప్పుడు సుపర్వులు తచ్ఛుభకార్యధుర్యులై ౬౩

సీ॥ సంగీతమేళ మొసంగనాకస్వామి వేదఘోషంబుల వెలయగీలి
ధర్మవిధిజ్ఞ నాదములతో సమవర్తి బలసింహనాదార్భటులఁ బలాసి
వాహినీశస్తోత్రవైఖరి వరుణుండు ఘనవేణురవముల గంధవహుఁడు
కిన్నరకంఠహేంకృతిమించి ధనదుండు భోరుఢక్కలు మ్రోయఁ బురహరుండు
పృథులగతిమించి తమపేరులేర్పరించి । చేరిపాడగాంచి వేర్వేర చేమొగించి
నమువహ్నించి తానునునడువ మంచి । యంచ తేజీదువాలించి యలవిరించి ౬౪

వ॥ తదవసరంబున ౬౫

ఆ॥ ఆసురప్రకాండ మాసురప్రభుమండ । లములఁ దాన్పగంచలములఁ గాంచి
వారిజాతనూతి వారి బాతప్రీతి । వలెనుబల్కె శూలివలనుమీరి ౬౬

సీ॥ కేదారసంవాసిభూదారవారంబు లీదారి కైదారికేచ్ఛఁదిరుగఁ
గౌమారవనహారుభీమారవముల చే నీమేడ వేమారు నెలమి మెలఁగు
నా దండకారణ్యవేదండములువచ్చి యీదండ నుద్దండహేలనల్పు
ద్వీపాయతనకల్పితాపాయవిహంగంబు లీపాయ నోపాయవృత్తినుండు

నిది సురలవాస నిది నిర్జరేంద్రమేష । యిది హరవిలాస మిది సిద్ధబృందవాస
మిది ధనదుధామ మిది మహాహార్యసీమ । యిది మణులకోన యిదె మందరాద్రికాన

సీ॥ సముదాత్తఝరీవార కుముమాంబురుహసౌరభ ముదావహ సమీరగమనచార
మనుసార సామోద ఘనసారతరుదూర ఘనసాదవన భేద పటువినోద
మసమానమణిసంధర సమాన తానంద నసమానకుంజాభవ్యకుంజ
మఖరాంశుగురుశుక్రముఖ రాజితానక్రశిఖరాయతాగ్రసుఖిగచక్ర
మమితపాటీరవాటీయుతాఘిశోభి । నటన పాలిప్రసాలీవినస్వరస్వ
రకృతనానానధానామరానతీన । రాళిదిసురాళి యీమందయాద్రిసాళి ౧౮

కం॥ వరసర్వమంగళాకార । గరిమంబు నహీనరత్నకటకస్ఫుటవై
ఖరిః గాంచునీగిరీశ । స్థిరతర మహిమంబు వినుతి సేయుచు దగ మే ౧౯

సీ॥ శశికాంతతటకాంతఝరకాంతమొకచెంత నుష్ణామనసుధామ మొక్కసీమ
గగనాటమునికూటఘనవాట మొకచోట నుద్రిక్తశిఖిరావ మొక్కక్రేవ
వరశారదపటీరతరువారి మొకమేర నురుసాంకనముదాంక మొక్కవంక
నరయాన సన్మాన నటగాన మొకకోన నుద్వేలమణిజాల మొక్కమూల
దనరనాకరాళిచారువసంతాదిసాల । మధురమధురీణఫలరసాస్వాదమాన
సకలసకలాలవనకీరశారిహారి । యగుచుఁ దగుఁ జూడఁదగు శైలమతులగతుల ౨౦

కం॥ మునుకానుమని కనుగొనుమని । యనుచును మునిముఖ్యు డంబుజాసను డిటులన్
వినుడీయని వినుపించుచుఁ । బనిచుచు రా సుపర్వభార్గవశిష్యుల్ ౨౧

కం॥ విందుగవిని పొలసుగఁగని । రందరు ననివారణప్రయాణత్వర చే
ముందరఁ దతకందరము పు । రందరమణికటక సుందరము మందరమున్ ౨౨

వ॥ ఇవ్విధంబున

మ॥ కని చేరంజని నేత్రరంజనగతిన్ గన్పట్టునామేటిగ
ట్టునకుంబూజలొనర్చి పేర్చి మహిమాఢ్యుల్ దిత్యదిత్యాత్మజుల్
ఘనదోశ్శక్తిఁ బెకల్చియెత్తి గహిలోకం బెల్లభీతిల్ల ఘూ
ర్ణనముల్గ్రాగ్భటులుప్పతిల్ల జగముల్ ఘూర్ణిల్లఁ బెల్లుబ్బునన్ ౨౪

తే॥ తరణిపథమందినద్రి యాకరణి వెఱచి । ధరణిబిలమునఁ బాతాళసరణిఁదోచెఁ
బురుడుమలేనట్టి ఘనశిఖరుల్ హరుఁడు దాల్ప । బిరుడుబచ్చిన సొమ్ముల ధరణిబోలె ౨౫

వ॥ తదవసరంబున

తే॥ మానకిట్లుత్తితద్భార మానలేక । కమ్మపెనుమూర్చ ప్రాణాంతకమ్ముదోప
గట్టువాతయ్యెనిప్పుడీగట్టువాత । సెట్టుబడఁద్రోయనగునబ్ధి సెట్టులనుచు ౨౭

సీ॥ రాజసంబెగలించి రదనంబుగీలించి ప్రొగ్గువారును జూచి సెగ్గువారు
హుంకారములఁబట్టి హీంకారములగెట్టి త్రెళ్ళువారును వేగ మళ్ళువారు
పౌరుషంబులువీడి పంతముల్ దిగనాడి తూలువారును ధాత్రిఁ గూలువారు
బీరమ్ములెడలించి బిరుదులు సడలించి డాగువారును గొంది నీగువారు
గాకతక్కినయామంది కంపమంది । మందరంబేడ నంభోధిమథనమేడ
నమృతమెక్కడ ఘనతత్ప్రయత్నమెక్క । డనుచుభీతిల్ల విష్ణుఁ డాజనులనెల్ల ౨౮

తే॥ వెరవకుఁడు దైత్యవరులార విబుధులార । యేలతలకెనచేఁగల్ల నింకఁదొల్ల
వలదనుచు నుట్టిపడుదయ వలనువచ్చి । యచ్యుతుం డట్లుజేయాన వంతలోన ౨౯

కం॥ వారకశతమఖముఖ బృన్దారకవరులెరిఁగి మంథనగముకా జగదు
ద్ధారక సారకటాక్షో । దారకరుణఁజేసె మోసి ధావనమీరిన్ ౩౦

మ॥ జలజాతాక్షునిపూలచప్పరము దాసశ్శైలను వ్వొత్తుగాఁ
దలలుబెట్టుకవచ్చుచందమున నాథన్యుల్ గదాధారి దో
ర్బలముందోడుగ నమ్మహానగముఁ బారావారతీరావనీ
తలముకా జేరఁగఁదెచ్చి నిశ్చలభుజాదర్పంబునన్ మీటినన్ ౩౧

సీ॥ పున్నాగతతి నిత్యమునోసంగు నమ్మహాదానంబుఁగొనం దుర్దశఁ దలంచి
తనునాశ్రయించినఘనసంఘములు బయల్ బట్టిపోఁజూచు పాపముగణించి
మర్యాదదప్ప సన్మార్గావరోధకశౌన్నత్యమునఁజెందు నఘముఁగాంచి
దరిఁజేరి ఘనసాధుతరులమూలధనంబులెల్లముంగిటవేయు వృజినమెంచి
యుల్లమునఁగోసిపడెనన నుదధిఁబడియె । దివిజదనుజవిరావమై దీప్తిధాతు
సుందరంబు సుతేశపురందరంబు । మందరంబు మహారత్నకందరంబు ౩౨

వ॥ ఇట్లుప్రవేసించి

ఉ॥ ముమ్మరమైనపట్టుగల మూకలధైర్యముగ్రుంగినట్టు లా
కమ్మడిఁగ్రుంగి వారికిమహోదధిఁ బుట్టిమునింగినట్లు భా
వమ్ములఁజెంద మందర మవార్యగతిన్ మునిగెం దదీయమా
ర్గమ్మున వేకులాద్రినికరమ్ములఁ గానఁగనే గెనోయనన్ ౩౩

వ॥ అప్పుడు

కం॥ వెల్లదనము చల్లదనము । తెల్లమిగాఁదోఁచె సురపతిప్రముఖదిశా
పల్లవతల్లజముఖపద । పల్లవములనుల్లములవిపల్లవమెసఁగన్ ౨౬

శా॥ ఏలామాధవికాలతాగృహములన్ । హేలావతీలోలుఁడై
యేలల్ బాడుచుసౌఖ్యవృత్తిమనలే కీలేపనిన్ మానఁగా
నేలాచేసెవిధాత యెవ్వారిరితరంబీప్వతోద్ధారణం
బేలా గెవ్వరుదిక్కటంచు సుర లాత్మేశున్ హరిన్ వేడినన్ ౨౭

మ॥ కరుణాసింధుఁడు భక్తవత్సలుఁడు శ్రీకాంతుండు నానాజగ
ద్గురుఁడాదీనులనెల్లఁబ్రోవఁగుహనాకూర్మాకృతింబూని భూ
ధరమున్ వెన్నునమబ్బనెత్తె లయపాథస్స్వామినిర్మగ్న దు
ర్భరలోకోద్ధరణక్రియాపటిమఁ దెల్పంజాటులీలాగతిన్ ౨౮

మ॥ కలయందున్నెదమూలముట్టఁగ భవద్గాంభీర్యమన్నట్టన
ర్గళశక్తిందిగుమందరంబుఁగని క్షీరత్వంబునన్ వేగఁదా
బలమువ్వెత్తుగమీఁదె దేనసుగతిం బై కబ్బనెత్తెంగరా
మలకప్రాయముగా సుధాజలధి కూర్మస్వామి చేదోడుగన్ ౨౯

కం॥ ఆలీకరతలతాడిత । కేలీకందుకములీల గిరి యుబికి విశ్వ
న్నాళీకకమఠకర్మఠ । నాళీకదళాక్షువీపునన్ నటియించెన్ ౩౦

మ॥ జనులెల్లన్ బహుకాలభూభరణదీక్షాపుష్టసంసక్తవ
ర్ష్ముసమ్యుత్సన్నమలినంబు మందరమహాగ్రావాగ్రసంఘర్షణం
బున నబ్ధిన్ విదళించుకోఁదలచినా మోదంబుచే విశ్వరం
జనుఁడై యాదిమకూర్మశేఖరుఁడు తచ్ఛైవలంబు వెన్నానినన్ ౩౧

సీ॥ నిలువెల్లగన్నులై తిలకించెసురరాజు మిగులఁదేజస్వియై మెరసెవహ్ని
చెలఁగెనుద్దండుఁడై జలజాప్తసూనుండు నైరృతి తమి మహానందమొందెఁ
బెంపొందెజీవనసంపత్తినరుణుండు పవనుఁ డామోదసంభవముగాంచె
నలరెఁ బెన్నిధిఁగన్నపోలుపుగాధనదుండు గంతులువైచె నంగజవిరోధి
ముదముసంధిల్లెసర్వతోముఖవిలాస । మమరఁబరమేష్ఠి మిన్నందెనమరసమితి
కూర్మమనుకంపభక్తులకోడువలడఁపి । నుల్లమిగురించి మందరంబుద్ధరింప ౩౨

కం॥ తదవసరంబునఁ బ్రమదం । బొదవఁగనిట్లనియెనజుఁడహో సురలారా
కొదువలుగలుగునెశ్రీహరి । పదవనజాతార్చనానుభావులకెందున్ ౩౩

కం॥ కావున నుల్లంబున నా । దేవునకునమస్కరించి ధృతి నీనీల
గ్రీవునసుమతిని నికనొక । తావునకుంజనవలయుహరి టూహుంటినడలన్ ౩౪

అయ్యయో

తే॥ పసుటమొదలయ్యెనోట నెప్పుడును జొల్లు స్ఫుటముగా మాటవెళ్ళ దొక్కటియు
యిననుదోడుచున్న విప్రులు కందోయి నెప్డు జీమిడీయుఁ గారసాగె నాసికము వెంట

తే॥ సాగదొక్కింతనడువంగఁ జరణయుగము । పండ్లుముప్పదిరెండును బదిలెఁ గ్రొంజూపు
తోఁగూడ బొత్తిగా శూన్యమయ్యెఁ జిన్నిపాపయ్యనైతినే నన్నివిధుల॥ 6

ఇదియునుంగాక

కం॥ ముసలితనంబను తెగులునఁ బసచెడిచరియించునట్టి పార్థివులను మా
కుసుమానులుదురవస్థల । గసిచే నిటు బ్రహ్మ జేసెగా మనువారిన్॥ 7

ఉ॥ అన్యుల పేరుతోఁ బిలుతురంధత సేవకులన్ నిరంతరం
బన్యభుజంబులం బుజములాని యడుంగిడుచుంద్రు మెల్లగా
నన్యులమాట టటుండఁ దమరాడినమాటయె మర్చిపోవుచుం
అన్యులపైన హేతువుగ నాగ్రహమొందుచునుందు రెప్పుడున్ 8

అందుకిక్కడనుండియే యీయనం బిలిచి పురోహితునానతిని వేదింతును (అని చే
యియెత్తిపిలుచును)

జ్యోతిష్కుడు॥(ప్రవేశించి హర్షముతో- స్వ -)ఓహో గొప్పవాటిమనోరథములు ని
ముషమాలస్యమైనను సహించవు. గమనోన్ముఖులైన వత్సలగు రామకృష్ణుల
కుమిగుల ప్రశస్తమైన ప్రయాణముహూర్తము ప్రొద్దుపొడువక ముందే
కుదిరినది

ఉ॥ చంద్రుడు పుష్యమీస్థుఁడయి జన్మపురాశికి మూటనుండెడున్
గేంద్రములన్ వసించి శుభఖేచరులై రిటయోగకారకుల్
సాంద్రముగాను ముందు జలసంభృతకుంభము లేగుదెంచె వై
రీంద్రవధంబు జేయు రెడి నిప్డు ప్రయాణముఁ జేయఁగల్గినన్॥ 9

కావున శీఘ్రముగా వారికడకేగి ప్రయాణోచితములగు మంగళాచారోప కరణ

ముల సిద్ధపరచుచు [అని వేగిరపాటుతో దిగి ముందరజూచి ఓహో అంతఃపురద్వార పాలుఁడగునీరత్నాపీడుఁడిక్కడ నేయుంతబాగుగానున్నాఁడు కావున నక్రూరునికిని నందునకును రాత్రిజరగినసంవాదము వీనివలనఁ దెలుసుకొందును (అనిసమీపించి) రత్నాపీడుఁడా కంఠ్యుబాగుగా దెరువకయేవచ్చుచు నతిఘూర్ణమానములై నయవయవయములు స్వాధీనములు లేనటులగాన వచ్చుచున్నా వేమిటోయి

రత్నా॥ఏమిచెప్పుదుఁ గష్టములలో కెల్లఁ గష్టము పరులనౌకరి

తే॥ కరముబడలియురాత్రిజాగరము చేతఁ బడ క్షీణమైన దొండరపనులనుండి
యెరిగికనుసంజ్ఞ చేతనే హృదయగతము జరుపుచుందునునిటులెప్డు దొరలకొల్వ 10

జ్యో॥ రాత్రిజాగరమేలఘటించె

ర॥ నీవెరుగవేమి

ఉ॥ మీరినపూర్వరాత్రమును మిత్రమ యేనెరుఁగన్ సమాగతా
క్రూరునకీయుకట్నములఁగూర్చెడుతొందరలోననుంటచే
నూరికిఁబోవుపుత్రులవి యోగముకై వగఁజెందునందు నో
దారుచు స్త్రీలసందడిని దక్కినరాతిరికూడనేగెఁబో

జ్యో॥అయ్యో సంతోషపడవలసినదానికి దుఃఖమొందుచుఁ బడవలె మేనల్లుండ్రకు మేనమామలయింటనునికి ప్రియములలో మిక్కిలిప్రియముకదా- అక్కచెల్లెండ్రకును బెనిమిటి పార్శ్వముకంటెఁ బిత్రుపార్శ్వమందే యెక్కువప్రేమ

ర॥ ఏమిది వీరిప్రేమలకుఁగలఫముఁలఁగూడ బహువారములీక్షించియు నెరుకలేని వానివలెనడుగుచున్నావు మాతులవేషధారియగు యీయసురవర్యుడైనకంసుడు శ్రీకృష్ణునిపై ద్వేషించియున్న సంగతి నీకుగుర్తులేదేమి- కావుననిక రామకృష్ణులకిరువురకును బ్రతికారములేని గొప్పయాపద తటస్థించెనని తలచుచున్నాను

జ్యో॥నీవన్నదినిశ్చయమేకాని పరమభాగవతుండును విద్వాంసుండును స్నేహితుండునునగు నక్రూరునిద్వారా పిలుపించఁబడుటంజేసి వీరికేమాత్రమును నమంగళముగలుగఁబోదనియెంచుచున్నాను - ఇతఁడు రాజుగారిదురభిప్రాయ మేమాత్రమైనను దెలిసినచోదారుణఫలముగలయీదూతకృత్యమున కొడఁబడక నేయుండును

ర॥ ఆ ఏమిది నేర్పరులుకానివారికింబోలె నీకును బుద్ధి మొద్దుపారినది. పరులదగ్గరఁ

గొలువున్నతర్వాతఁ జేయవచ్చినదొకటియుఁ జేయరానిదొకటియు నుండునా-రాజసేవకులసంగతిఁ జెప్పవలసియేలేదు-వీరు రాజరంజనమేబహుమానముగాఁదలఁచుచున్నవారై

తే॥ ధర్మ మోరుపు సత్యంబు దయ దమంబు । ఘృణ జగద్భీతు లన్నిటింగూడ పరచి
వంగివంగితిరుఁగు చిబ్బంగి మేది । నీశ్వరుల కర్ఘ్యపాద్యాదు లిచ్చుచుంద్రు॥ 12

జ్యో॥ అక్రూరుఁడుచాలబుద్ధిమంతుఁడుకదా-అటువంటివాఁ డంతటిదురభిప్రాయముఁబడఁడు.

ర॥ (నవ్వి) నీవు చూడలేదేమి

కం॥ అతిమానాత్ముని సంగతి! శ్రుతవంతుండైనఁగాని దూష్యతముండౌ
క్షితిఁ గర్ణము చక్షుస్సం । గతిచేఁ గుటిలాశయంబు కావుటలేదే॥ 13

జ్యో॥ (నిమిత్తమునుసూచించి) పాపము శాంతింపబడుఁగాక-అమంగళము ప్రతిహతంబగుఁగాక-గోకులవాసులకెల్లరకు శుభంబగుఁగాక

(తెరలోఁగలకలము.)

ర॥ (ఆదరముతోవిని) మిత్రమా సావధానుండవుకమ్ము-గోపురసమీపంబున నతిమధురముగానగుపిల్లనగ్రోవులయొక్కయు వేణువులయొక్కయు వీణలయొక్కయు కాహళములయొక్కయు బహుళకోలాహలమునడుమ నుచ్చస్వరముతోఁబాడుపెద్దముత్తైదువులవేడుకపాటలు వినవచ్చుచున్నవి కావునరామకృష్ణులుప్రయాణమైరనితోఁచుచున్నది. వీరికిఁగనుచాటై ప్రయాణసమయసముచితములగుకానుకలఁగూర్చుకొని సపుత్రుకులగుగోపవృద్ధులయెదుట హాజరగుదుము (అనినిష్క్రమింతురు) (ఇదిప్రవేశము)

[అంతటరామకృష్ణులును సుదామాక్రూరులచేఁబట్టుకొనబడిన నందయశోదనులును బ్రవేశింతురు.]

నందయశోదలు॥ ఉ॥ హాజగదేకసుందరుఁడ వౌబలరాముఁడ ముద్దుబాలకా
హాజితదైత్యకృష్ణ ఘనయాదవవంశపయోధిచంద్ర యే
బాజుననుండినారొ యిటుపర్వునవచ్చి తపించుచున్నమ
మ్మోజఁగవుంగలించి వపురుష్ణతఁబాపి సుఖింపజేయుఁడీ॥ 14

[ఇట్లు మూర్ఛ నటించెదరు.]

అక్రూ॥ (బట్టకొంగుతో విసరుచు) గోపవృద్ధులారా యూరడిల్లుడూరడిల్లుడు. ఇది శోకించదగిన సమయము కాదు పైనమైనపిల్లవాండ్రకు మంగళకరమగు ప్రసంగమే జరపుడు.

నందయశో॥ (ఊరడిల్లి నిందతో) కటకటా

చ॥ సురవరులార యీయనుఁగుసూనులు గల్గినదాది భక్తిచే
జరుపుచు దానధర్మములు సంతతము న్మిము బూజసేయ జే
కురె విపరీతమౌ ఫలము గొప్పఁగ మీ కృపచేత గాని చో
గరకర గొంతుఁ గోయుమని కంసుని యింటికి బంపు శబ్బనే 15

రామకృష్ణులు (సమీపించి కాళ్ళమీఁద బడుదురు)

అక్రూ॥ గోపవృద్ధులారా పయనమైన రామకృష్ణులు మీకు నమస్కరించుచున్నారు. ప్రయాణకాలోచితములగు పనులు చేయుడు

నందయశో॥ (కన్నీళ్ళవృష్టితో) ఓవత్సలారా యెక్కడనున్నారు-మిమ్ములఁ గన్గొఁజూచుటకుఁ గూడఁ గష్టముగనున్నది

చ॥ తొలఁగి శరీరపాటవము తోయధరంబడు మూడుగాళ్లము
ద్దలము పరస్థలంబునకు దైవవశంబున మిమ్ముఁబంపఁగా
వలసె యిటేడ్చియేడ్చి కడువాచెఁగ నుల్ కడసారి మీదు కౌ
గిలికి నోచమైతిమిగ కేల్ కడు గడ్డడ వణ్కుచుండుటన్ 16

రామకృష్ణు॥ (సమీపించి తలిదండ్రులతొడల మీద గూర్చొని కండ్లనీళ్ళు దుడుచుచును)

తే॥ కడుపులో మేము బడ్డట్టి కాలమాది । భూరిచింతల పాలైతిరౌర మీరు
ఏము గోకులమున జన్మమెత్తిటెల్లఁ । దల్లిదండ్రుల వెతలకే తథ్యముగను॥ 17

కావున సవినయంబుగ నమస్కరించి మిమ్ము నిప్పుడు ప్రార్థించునదియేమనఁగా

కం॥ మా మయ్యభీష్టముఁ దీర్చి । మేమీ తక్షణ సేయఁగలము మిము దడకయే
వేమీ భాష్పంబులచే । నామహీపతియాస్పదమున నభిషిక్తుల మై॥ 18

నందయశో॥ నాయనలారా మీ యిష్టప్రకారము సేయుడు

తే॥ వాతములు మలయగిరినుండి వచ్చుఁగాత । దెసలు మాలిన్యము నువీడి పొసఁగుగాత
నేరులను శీతజలములై పారుగాత । వృక్షములు పుష్పఫలముల నిచ్చుగాత 19

కం॥ పథములు నిష్కంటకముగ । రథమార్గముఁ బోలి మిగుల రాజిలుగాతన్
మధుమథనుండు ఘనుఁడు । విదళించుచుగాత మీదు విఘ్నములెల్లన్ 20

అ॥ మీ పితరులిచ్చెడియాశీర్వాచనములు గైకొనుడు ప్రయాణ ముహూర్తము వెళ్ళిపోవుచున్నది.

య్యెడలఁ దదీయతోయము లహీనరసంబునఁ బొంగిపొర్చుచున్
సుడియుచునున్నఁ జూచి పరిశుద్ధమనీష నెఱింగి వంచనన్
జెనుగులు చేయుకార్యమిది చేటగుఁ గాలముకాదుకర్మకున్ 244

కం॥ అనిమగుడి యాశ్రమంబున । కనఘుఁడా జటిల డేగ నటవస్యులు గ్ర
క్కునవనచటిబూరుహంబుల కొనగొమ్మలనున్నపండ్లు గోయుచుడిగుచున్ 245

కం॥ పడిలోననొకటిలేమిన్ వడిఁగోయుచు వెండిడిగుచు వదలక తొలికై
వడిలేఁయున్న వెరగున । వడిముని రాగలడటంచు వడకి వెడగులై 246

చం॥ సొలయక గోయుదొంగలనుజూచి మునీంద్రుఁడు కుక్కుటంబులై
యిలజననంబునొందు శపియించెఁ దగున్నతకోపసంగతిన్
నిలుపఁగలేక ముక్తిఁ గరుణింపవె సంయమినాథ కూటిక్రిము
చ్చులకెదిశిక్షయే తలచి చూడుమటన్నఁ గృపామయాత్ముఁడై 247

ఆ॥ కుటిలులార మీరు కుక్కుటాండంబులై । నవురుముంపక్రిందనమరియున్న
నెరుకరేఁడుమిమ్ము నెత్తి పెంచుచునుండ । నొందుముకిగిపోవు రెండుబ్రదుకు 248

కం॥ అసనిన గ్రుడ్డది వెస మా । నవరూపము దాల్చి భూజనస్తవనుండై
పవమానతనయుబలుఁడై । కువలయమున బుట్టుఁ జవులగోపనయనగన్ 249

కం॥ దిట్టసును రెండుగ్రుడ్లన్ । బెట్టయుఁ బుంజును జనించి పెరుగుచుఁ నొకనా
డిట్టలమునవనిలో నా । పెట్టధరంజచ్చి పుట్టుఁ బేర్ధవియనన్ 249

కం॥ పావనమలిమై పేరుం । దేవియనా జనులకెల్ల దేవరయై సం
భావింపఁబడును బుంజొక్క దేవాంశునివలన ముక్తి దిరముగఁ గాంచున్ 251

కం॥ అని శాపముక్తిఁ జెప్పిన । మునివల్లభునాజ్ఞ నొరుమూలంబున ను
న్న నవీనాండత్రయముం । గని యొరుకలి దెచ్చె వేడ్క గడలుకొనంగన్ 252

ఆ॥ తెచ్చి వానినొక్క తెరఁగునఁ గుక్కుటీ । గుప్తిఁ జేయ నొకటికుళ్లిపోయెఁ
బెట్టపుంజులగుచుఁ బెరిగెఁ దక్కిన రెండు । పెట్టనడచె డేగపిట్టయొకటి 253

కం॥ ఆపెట్ట మరణభయమున । గీపెట్టఁగఁ బుంజు దాని గెడపి చెలియలిన్
జేపట్టి చూచి చావుని । రూపించుచు డేగ నతని రూఢింజంపెన్ 254

కం॥ ఆకోడిపుంజు నేనై । ప్రాకటసత్వమున నెరుకపల్లెవసించన్
భూకాంతు లరువదారుగు । శాకాక్షవనంబుఁ జొచ్చి రాఘేటేచ్చన్ 255

కం॥ వచ్చినభూపతులెల్లను [illegible]
నిచ్చె మృగామిషములను [illegible] 256

ఈ॥ వారుభుజింపుచుండ [illegible]
చారత [illegible]
ద్దారుణ [illegible]
త్రీరమణ [illegible] 257

ఆ॥ అంపలములరాజు [illegible]
డేగలచటఁజచ్చి [illegible] 258

కం॥ డేగలనెవ్వరుజంపిరి । వేగవచింపుమని [illegible] వినుమని [illegible]
డేగహనంబునవిత [illegible] 259

కం॥ ఈకోడెజంపె డేగ [illegible]
జేకొనక [illegible] 260

[illegible] అని [illegible]
శూరజాతి [illegible] 261

కం॥ అనినవిని [illegible]
బెనఁగిజయించిన నోడితి । మనిమడి సెదమందరము నిజాయుధహాతుల్లక్ 262

ఆ॥ కోడెయోడె నేనిఁ గుటిలాత్మునినుఁ బట్టి । గళిమ్ము [illegible]
612 బసినిఁగటిక వాఁడు బరపినచందానఁ । జెలియవినుము మా ప్రతిజ్ఞ లెల 263

వ॥ అనియెరుక [illegible] చుకొని [illegible] నగరంబునఁ దుంజ
[illegible] దెప్పించిచక్రాకా
రంబుగాఁ బెరగిసి [illegible] చరణంబులకాయుధంబులుగ
[illegible] 264

కం॥ వాయెత్తి [illegible] । గూయఁగఁ గుక్కుటములెల్ల గుండెలవిసి నా
భాయఁగ్గనుఁగొని భయమున । వాయెత్తకవిడిచెఁ బ్రాణవాయుప్రతతుల్ 265

ఆ॥ ఒకటిరెంటమూఁట నోడిభూపతులెల్లఁ । దమప్రతిజ్ఞ లాత్మఁదలచితలఁచి
బ్రతుక నేలనఁనుచు బాకులనుదరముల్ । జించుకొనుచు విగతజీవులైరి 266

కం॥ హతులైనపతులలోడఁ । సతులగ్నిం జొచ్చి రాత్మజనములు గుములై
ప్రతిలేనిసాహసంబున । గతమర్త్యత్వంబునొందఁ గాంచిరి వరుసన్ 267

ఉ॥ తత్పురమందిభిల్లుకులదుర్గాత్పరతరంబున సాహసుండు శ్రీగడీ
న్నెత్తుకవచ్చి నాగరికులు లెంకలు పెద్దలు పత్తంబులు బ్రోలిపోడ
నౌర్త్తగ శత్య మేటియనుటను దత్తలపాటమున్గ జట్టుదోఁపి బ్రతా
నౌత్తలిడొ భిపోటులు ఉగనోవిద్యచూచ చ్యుతికని భిన్నదైన

తే॥ ధక్కకాలపురంబులో నొక్కసారి కుక్కకూడకో యాటలచునుది శిల్పికాంతి
యరుపదోర్చ్పల్కీల ధరోధ్పతులు నడవికూర్చుకొని జట్టిపోల్లడీను తేను 269

కం॥ వినుముమదనాలచిటితమై ప్రయోవరంబరగ పటుర కోపేక్షణా
జనియించితని విదరక పడగొనవట్లమన్నె తుట్టి భోగుతకొత్తఁ 270

కం॥ అనితాము చూచి మెకిఁగి చనిహాయమిట్టలిరియై నీప్రసిద్ధకివత
పెను పగలి గ్రుడుగతిపరయ జనమునకని హా కట జేసి కిరత్యాముసన్ 271

తే॥ అపుడు పెద్దన్నహయరాజు నాదరించి । పటుపదువ్వుచు కంగేమలో నమరి మోస్త
కంబుమూర్కొని నిజకళత్రంబు దాను । దత్సమరోహణము జేసి తరలి చనిరి 272

మ॥ చని నాగార్జున శైలరాజము మహోత్సాహంబునం జూచి త
ద్ఘనమహాత్మ్యములాత్మ మెచ్చుచు గుహాంతర్వాసనానాతపో
ధనమూర్ధన్యులకిచ్చ మ్రొక్కుచు లవాతన్వంగి కాపుణ్యకా
ననభూమిన్ ధరి పరితానములచందంబుల్ దగం జెప్పుచున్ 273

శా॥ నానాదేశములన్ వనంబులును బుణ్యక్షేత్రము ల్చూచ్చి స
న్మానంబొప్పఁగ దీర్ఘవాసులకనంతద్రవ్యముల్ గోతతుల్
చీనాంశుచ్ఛటలాదిగానొసఁగుచుం జేతోముదంబొప్ప ధా
త్రీనాథుల్ వినుతింప సాత్మపురిఁ బ్రేమ్మం జేరుచో నచ్చటన్ 274

సీ॥ఘనసారమృగనాభి గంధసారాదితోయంబు లంతటఁ గలయంపిజల్లి
తళుకుముత్తెంపుముగ్గులఁ బంచవర్ణముల్ ప్రకటింప రంగవల్లికలుదీర్చి
మకుటతోరణములు మణితోరణంబులు ముకురతోరణములు ముందుఁగట్టి
లలితరసాల పల్లవనాగవల్లికాగణముల పచ్చతోరణములుగట్టి
పక్వపుం జెఱకుదండరంభానువర్ణ।శాతకుంభమయస్తంభచయములుంచి
ద్వారబంధంబు లగరుకాశ్మీరముల న।లంకరించిరి పురి సద్విలాసమమర 275

తే॥పాలమూచాపురంబులోఁ బంచజనులు।పౌరసీమంతినులు జానపదులు సంత
సంబునొందుచు నెదురుగాఁజనిరి నేడ్క।దంపతులఁజూచువిభ్రాంతి సందడింప 279

కం॥వాదిత్రపంచకధ్వని। మేదురమై వెలయ గహనమెలత లభినయో
ద్భేదంబుననాడఁగ సామ్మోదమున గృహప్రవేశముం జేసిరొగిన్ 277

కం॥విభవంబు మెఱయ నల్లు।ప్రభునకు విద్యాంబికకును బద్మాహరి స।
న్నిభు లాలవాంబ పెద్దన।యుభయులు మ్రొక్కిరిడి రతిశుభోన్నతులెసఁగన్ 278

కం॥నృపునాజ్ఞనంతిపురమున । కపరిమిత ప్రీతినరిగి వారి దేవకికిన్
విపులమతి మ్రొక్కఁగతి హో । చ్చి పదాబ్జంబులను మ్రొక్కె శివాంబికయున్ 279

కం॥ మ్రొక్కినదంపతులను వెనఁ । జక్కనలేని త్రి హర్ష జలకణములు పై
నెక్కొనఁ గౌఁగిటఁ గొడుకుం । జక్కనికోడలిని జేర్చి సంతసమందెన్ 280

వ॥అని ధర్మప్రసంగఁ జెరింగించినవిని మునీంద్రులిట్లనిరి- 281

కం॥దానవరిపునంశంబునఁ దానుదయంబాచె మానఘనుఁడని మును బ్ర
హ్మానాయునిఁ జెప్పితి రది । మానుగ వివరింపు మీకమా చుసచరితా 282

వ॥అనియడుగుటయు- 283

చం॥ అమలినకీర్తి నిత్యవినయాదికసద్గుణమూర్తి భక్తి సం
భ్రమితనియానువర్తి పరివర్జితసంసృతిజార్తి ధీరవా
గ్గమితనిజప్రపూర్తి శరఖండితశాత్రవచక్రవర్తి ని
గ్గమితదురంతదీనజనదైన్యవశార్తి త్రిమూర్తి సేవకా 284

మాలిని

సుకవినికరపోషా సూనకోదండవేషా
సుకృతవిజితగోషా శుద్ధచేతఃప్రతోషా
నికృతకుటిలవేషా నిత్యదాక్షిణ్యభూషా
సకలవితరణేషా సాధుచాతుర్యశోషా 295

గద్య

ఇది శ్రీమన్మల్లికార్జునకృపాలబ్ధకవితాప్రకాండ
ముదిగొండభోగమల్లేశ్వరారాధ్యపుత్ర
సద్గుణసముద్ర వీరభద్ర
ప్రణీతంబైన వీరభాగవతంబను
మహాప్రబంధంబునందుఁ
బ్రథమాశ్వాసము